# GOVERNMENT DEGREE COLLEGE KUPPAM



Dr .J .Lakshmi Narayana , Principal

## NEWS LETTER - SEPTEMBER -2022

| S.No. | TITLE OF THE ACTIVITY |
|---|---|
| 1 | College admission Progress |
| 2 | September 5th Teachers Day celegrations. |
| 3 | Our Lecturer participating Inauguration of Human Values and Professional Ethics Text Book . |
| 4 | Participating review meeting of IQAC, internership coordinators, principals in Padmavthi Mahila University, Tirupati. |
| 5 | Awareness programme on prevention of suicides on the occasion of World Suicide Prevention Day. |
| 6 | In our college to conduct parents Teachers meeting.. |
| 7 | AgniSilpam Book inauguration function in our college |
| 8 | Department of Chemistry Organized International Ozone Day on 16th Sep-2022. |
| 9. | NSS Unit Organized Mega Blood Donation Camp conducted. |
| 10 | Department of History Organized International day of Peace |
| 11 | NSS Day celebrations in our college. |
| 12 | Department of Economics to celebrate Anthyodaya Diwas Pandit Dindayal Chotopadhya Birthday celebrations . |







On Admissions paper Advertisement

## డిగ్రీ కళాశాల అడ్మిషన్ల గడుపు పొడిగింపు

**గుడుపల్లి – జ్యోతి న్యూస్ :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ, బీకాం, బిఎస్సి చేరడానికి ఈనెల 10న తేదీ వరకు పొడిగించారని, ఇంటర్ సప్లిమెంటరీ పాస్ అయిన విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు అని తెలియజేశారు. కళాశాలలో బిఎ, బీకాం కంప్యూటర్స్, యం.పి.ఎస్, బిఎస్సి హార్టికల్చర్, పారామెడికల్, బిఎస్సి వెబ్ టెక్నాలజీ మరియు బిఏ స్పెషల్ తెలుగు కోర్సులు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింకా లక్ష్మి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు కళాశాలకు దీటుగా, అన్ని రకాల హంగులతో, అనుభావజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన ప్రతి సెమిస్టర్ నందు 95% శాతం ఉత్తీర్ణత సాధించే సంస్థ, కొన్ని సైన్స్ గ్రూపులలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన అగ్రగామి కళాశాలని, అవకాశాన్ని ముఖ్యంగా గ్రామీణ నిరుపేద కుటుంబంలోని విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అమ్మఒడి జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన అన్ని ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని కళాశాల యాజమాన్యం తెలియజేశారు.



.



In the view of Sep 5th Teachers day Celebrations in our college , principal Dr.J.Lakshminarayana and staff members are participated.






AI QUAD CAMERA



In the view of Teachers day Celebrations our principal Dr.J.Lakshminarayana delivered message and staff members, students are participated .



## గురుపూజోత్సవాన్ని నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**స్వర్ణ సాగరం, గుడుపల్లి:** గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా ఉందని, ముఖ్యంగా విద్యార్థులకు నిస్వార్థంగా విద్యను బోధించి, వారి అభ్యున్నతిని కోరుకునేది ఒక్క గురువేనని, గురువు ఎప్పుడూ తన శిష్యులు గురువును మించిన శిష్యులుగా పేరుగాంచాలని ఆశిస్తాడని, అలాగే ఈరోజు శిష్యులుగా ఉన్న మీరు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా మీ చదువు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**In our college English Lecturer Sri.V.Narayanamoorthy participating Inauguration of Human Values and Professional Ethics Text Book in Commissionarate of Collegiate Education ,Vijayawada.**






**Participating review meeting of IQAC, internership coordinators, principals in Padmavthi Mahila University, Tirupati.**






**Our principal explain college problems with our beloved commissioner sir**










**In our college NSS unit organized Awareness programme on prevention of suicides on the occasion of World Suicide Prevention Day.**

# క్షణికావేశంలోనే ఆత్మహత్యలు



గంగవరం: విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ అశోక్




కుప్పం : అవగాహన కల్పిస్తున్న సీఐ సూర్యమోహన్‌రావు

కుప్పం : క్షణికావేశంలోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, సమస్యకు పరిష్కారం ప్రాణం తీసుకోవడం కాదని రూరల్ సీఐ సూర్యమోహన్‌రావు స్పష్టం చేశారు. గురువారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ కఠిన నిర్ణయాలకు వెళ్లకుండా ఒత్తిడిని జయించేందుకు మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. అలాగే కుప్పం వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో కూడా ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రామలక్ష్మణరెడ్డి, రామాంజనేయులు, ప్రిన్సిపల్ వాసుదేవరెడ్డి, అధ్యాపకుడు జగదీష్‌బాబు పాల్గొన్నారు.

**వలమనేరు** : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ జీవితంలో కష్టాలు వస్తుంటాయి.. పోతుంటాయి అని, అంతమాత్రానికే బలవన్మరణానికి పాల్పడడం మంచిదికాదన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్నపాటి కారణాలకే ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆత్మహత్యే అన్నింటికీ పరిష్కారం కాదని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటామని విద్యార్థులతో ఎస్ఐ నాగరాజు ప్రతిజ్ఞ చేయించారు.

**గంగవరం** : మండలంలోని మదర్‌థెరిసా డిగ్రీ కళాశాలలో సీఐ అశోక్‌కుమార్ మాట్లాడుతూ తొందరపాటు నిర్ణయాలకు జీవితాలను బలి చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి పాల్గొన్నారు.

**వదుం**: వినాయక డిగ్రీ కళాశాలలో ఎస్ఐ మారుతి మాట్లాడుతూ కుటుంబంలో ఒకరు ఆత్మహత్య చేసుకుంటే ఆ బాధను మిగిలివారికి జీవితాంతం మనోవేదన తప్పదని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

www.andhrajyothy.com ఆంధ్రజ్యోతి

# మానసిక దృఢత్వంతోనే ఆత్మహత్యల నివారణ



మాట్లాడుతున్న గంగవరం సీఐ అశోక్‌కుమార్

కుప్పం, సెప్టెంబరు 8: మానసికంగా దృ ఢంగా ఉంటే ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనే రాదని కుప్పం రూరల్ సీఐ సూర్య మోహనరావు అన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుందన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటే మనపై ఆధారపడి బతుకుతున్న వారి జీవితాలు అంధకారమైపోతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బి.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తొందరపాటుతో ఆత్మహత్య నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. అనంతరం విద్యార్థులతో ఆత్మహత్యల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గుడుపల్లె ఎస్ఐ రామాంజనేయులు, ప్రవళిక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.నారాయణమూర్తి, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, మాధవి, నాగరాజు పాల్గొన్నారు.








**In our college to conduct parents Teachers meeting.Our principal Dr,J.Lakshminaryana delivered message to parents.**

# పిల్లల పట్ల బాధ్యత వహించాలి

– కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ



**కుప్పం–ఆంధ్రనాడు, సెప్టెంబర్ 12:** తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యత వహించాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా తల్లిదండ్రులతో ఆయన మాట్లాడుతూ... కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సక్రమ మార్గంలో నడవాలని క్రమశిక్షణతో కూడుకున్న మంచి భవిష్యత్తు కలిగి ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సంపూర్ణ బాధ్యత ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థినిల పట్ల తల్లిదండ్రుల పరిరక్షణ ఎంతో అవసరమని కళాశాలకు సమయానికి వెళ్తున్నారా లేదా అంటూ గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు.

విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రుల సహకారం, తోడ్పాటు చాలా అవసరం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామసుబ్బారెడ్డి, బి.ఎ. ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ పొదిలి నాగరాజు, అధ్యాపకులు గణేష్, వెంకటాచలం, వినోద, గుణశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**స్వర్ణ సాగరం, గుడుపల్లి:** గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు సోమవారం నాడు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సక్రమమైన మార్గంలో ముందుకు నడవాలంటే, క్రమశిక్షణతో కూడిన మంచి భవిష్యత్ విద్యార్థులు కలిగి ఉండాలంటే అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల సంపూర్ణ బాధ్యత వహించాలని ప్రిన్సిపల్ తెలియజేశారు. ముఖ్యంగా అమ్మాయిల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని, కళాశాలకు ఎంతవరకు వెళ్తున్నారు, ఏ సమయంలో ఇంటికి వస్తున్నారు అన్న విషయాలను గమనించాలని తెలిపారు. విద్యార్థులు ఈ మధ్యకాలంలో స్మార్ట్ ఫోన్ లకు అధికంగా అలవాటు పడ్డారని , అది విద్యార్థులకు ఒక వ్యసనంగా మారిపోయిందని, వీలైనంతవరకు విద్యార్థులను స్మార్ట్ ఫోన్ నుండి దూరంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. ఇందులో భాగంగా రసాయన శాస్త్ర అధ్యాపకులు గణేష్ ఎం. వెంకటాచలం ,బి. వినోద, ఎం. గుణశేఖర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







**AgniSilpam Book inauguration function in our college principal Dr,J.Lakshminarayana delivered message on Book.**






**AgniSilpam Book inauguration function celebrated in our college,Book writer Dr,P.Nagraju Lecturer in Telugu, In this functionPrincipalDr.J.Lakshminarayana,Sri.T.N.A.KrishnaMoorthy,Dr.V.R.Rasani,Dr.Bramhanandareddy,Dr.A.Mahesh and staff are participated.**

**Paper clippings on AgniSilpam Book Inauguration function.**

# అగ్ని శిల్పం పుస్తకావిష్కరణ



కుప్పం, అమరావతి న్యూస్, కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖలో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డా. పాదిలి నాగరాజు శుక్రవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన రచించిన వచన కవితా సంపుటి అయిన అగ్ని 'శిల్పం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కరణకు తెలుగు శాఖ పండితులు టి.యస్.ఎ. కృష్ణమూర్తి, ప్రముఖ రచయిత గ్రంథావిష్కర్త డా. వి.ఆర్.రాసాని, పుస్తక సమీక్షకులు డా. బ్రహ్మానంద రెడ్డి, కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జింకా లక్ష్మీనారాయణ, కుప్పం లైన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జింకా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ఆవిష్కరణ జరగడం ఎంతో శుభసూచకమని పుస్తకాన్ని రచించిన పాదిలి నాగరాజును ఈ సందర్భంగా ఆయన అభినందించారు. రచయిత నిజజీవితంలో జరిగిన ఎన్నో అనుభవాలను పుస్తకంలో పొందుపరిచారని, సమాజంలోని ప్రతి ఒక్కరిలో ఆలోచన కదిలింపచేసే విధంగా ఒక మంచి కవితా సంపుటికను మన ముందుకు తీసుకురావడం ఆయనకే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఎంతో గర్వకారణమని అనిన్ కొనియాడారు. అదేవిధంగా కవితా సంపుటిలో ప్రతి కవిత మనసును ఎంతో ఆలోచింప చేసే విధంగా ఉందంటూ విశిష్ట అతిథిగా విచ్చేసిన టి.యస్. ఎ. కృష్ణమూర్తి తెలిపారు. అనంతరం బి.సి.ఎన్.విద్య సంస్థ అధినేత బి.సి.నాగరాజు "అగ్ని శిల్పం"పుస్తకాన్ని చూసి రాయలసీమ వాసి ఇంతటి మంచి కవిత సంపుటి పరిచయం చేయడం గర్వకారణం అన్నారు. మన తల్లి లాంటి కమ్మనైన తెలుగు భాషకు రాను రాను ఆదరణ తగ్గడం బాధ కలిగించే విషయం అయినా పాదిలి నాగరాజు వంటి వారు ఇటువంటి మార్పు తీసుకువచ్చే కవితలను ఈ తరానికి అందించడం ఎంతో శుభసూచకమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్ని శిల్పం (కవితా సంపుటి) పుస్తకావిష్కరణ



**కుప్పం, జ్యోతి న్యూస్ :**

కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖలో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డా. పాదిలి నాగరాజు శుక్రవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన రచించిన వచన కవితా సంపుటి అయినా అగ్ని 'శిల్పం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కర ణకు తెలుగు శాఖ పండితులు టి.యస్.ఎ. కృష్ణమూర్తి, ప్రముఖ రచయిత గ్రంథావిష్కర్త డా. వి.ఆర్.రాసాని,పుస్తక సమీక్షకులు డా. బ్రహ్మానంద రెడ్డి, కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జింకా లక్ష్మీనారాయణ, కుప్పం లైన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జింకా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక పుస్తక ఆవిష్కరణ జరగడం ఎంతో శుభసూచకమని పుస్తకాన్ని రచించిన పాదిలి నాగరాజును ఎంతో అభినందించారు.రచయిత నిజజీవితంలో జరిగిన ఎన్నో అనుభవాలను పుస్తకంలో పొందుపరిచారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో ఆలోచన కదిలింప చేసే విధంగా ఒక మంచి కవితా సంపుటికను మన ముందుకు తీసుకురావడం ఆయనకే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. అదే విధంగా కవితా సంపుటిలో ప్రతి కవిత మనసును ఎంతో ఆలోచింప చేసే విధంగా ఉందంటూ విశిష్ట అతిథిగా విచ్చేసిన టి. యస్. ఎ. కృష్ణమూర్తి తెలిపారు. బి.సి.ఎన్.విద్య సంస్థ అధినేత బి.సి.నాగరాజు "అగ్ని శిల్పం"పుస్తకాన్ని చూసి రాయలసీమ వాసి ఇంతటి మంచి కవిత సంపుటి పరిచయం చేయడం గర్వకారణం అన్నారు.మన తల్లి లాంటి కమ్మనైన తెలుగు భాషకు రాను రాను ఆదరణ తగ్గడం బాధ కలిగించే విషయం అయిన పాదిలి నాగరాజు వంటి వారు ఇటువంటి మార్పు తీసుకువచ్చే కవితలను ఈ తరానికి అందించడం ఎంతో శుభసూచకమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

17 Sep 2022
Jyothi Andhra Pradesh And Rayalaseema

ఆంధ్రనాడు

శనివారం17,సెప్టెంబర్ 2022

# వచన కవితా సంపుటి అగ్ని శిల్పం పుస్తకావిష్కరణ

**కుప్పంరూరల్-ఆంధ్రనాడు,సెప్టెంబర్16:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖలో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డా..పొదిలి నాగరాజు శుక్రవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన రచించిన వచన కవితా సంపుటి అయినా అగ్ని 'శిల్పం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జింకా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక పుస్తక ఆవిష్కరణ జరగడం ఎంతో శుభసూచకమని పుస్తకాన్ని రచించిన పొదిలి నాగరాజును ఎంతో అభినందించారు. రచయిత నిజజీవితంలో జరిగిన ఎన్నో అనుభవాలను పుస్తకంలో పొందుపరిచారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో ఆలోచన కదిలింపచేసే విధంగా ఒక మంచి కవితా



సంపుటికను మన ముందుకు తీసుకురావడం ఆయనకే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. అదేవిధంగా కవితా సంపుటిలో ప్రతి కవిత మనసును ఎంతో ఆలోచింపచేసే విధంగా ఉందంటూ విశిష్ట అతిథిగా విచ్చేసిన టి.యస్. ఎ. కృష్ణమూర్తి తెలిపారు. బి.సి.ఎన్.విద్య సంస్థ అధినేత బి.సి.నాగరాజు "అగ్ని శిల్పం" పుస్తకాన్ని చూసి రాయలసీమ వాసి ఇంతటి మంచి కవిత సంపుటి పరిచయం చేయడం గర్వకారణం అన్నారు. మన తల్లి లాంటి కమ్మనైన తెలుగు భాషకు రాను రాను ఆదరణ తగ్గడం బాధ కలిగించే విషయం. అయితే పొదిలి నాగరాజు వంటి వారు ఇటువంటి మార్పు తీసుకువచ్చే కవితలను ఈతరానికి అందించడం ఎంతో శుభసూచకమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.యస్.ఎ కృష్ణమూర్తి, ప్రముఖ రచయిత గ్రంథా ఆవిష్కర్తా డా..రాసాని, పుస్తక సమీక్షకులు డా. బ్రహ్మానంద రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'అగ్నిశిల్పం' పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న సిబ్బంది

**ప్రజాశక్తి – గుడుపల్లి :** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖలో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డా. పొదిలి నాగరాజు శుక్రవారం ఆయన రచించిన వచన కవితా సంపుటి అయినా అగ్ని 'శిల్పం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కరణకు తెలుగు శాఖ పండితులు టి.యస్.ఎ. కృష్ణమూర్తి, ప్రముఖ రచయిత గ్రంథావిష్కర్త డా. వి.ఆర్.రాసాని, పుస్తక సమీక్షలు డా. బ్రహ్మానంద రెడ్డి, కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జింకా లక్ష్మీనారాయణ, కుప్పం లైన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జింకా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక పుస్తక ఆవిష్కరణ జరగడం ఎంతో శుభసూచకమని పుస్తకాన్ని రచించిన పొదిలి నాగరాజును ఎంతో అభినందించారు. రచయిత నిజజీవితంలో జరిగిన ఎన్నో అనుభవాలను పుస్తకంలో పొందుపరిచారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో ఆలోచన కదిలింపజేసే విధంగా ఒక మంచి కవితా సంపుటిని మన ముందుకు తీసుకురావడం ఆయనకే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**Department of Chemistry Organized International Ozone Day on 16th Sep-2022.**









**భవిష్యత్ తరాల కోసం ఓజోన్ పొరను కాపాడుకోవాలి**

స్వర్ణ సాగరం, గుడుపల్లి: గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఓజోన్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుందని, ఇది భవిష్యత్తు తరాలకు మంచిది కాదని, ఓజోన్ పొర దెబ్బతినడంతో సూర్యకిరణాల వేడి భూమిపై నేరుగా పడుతుందని, ఇదే జరిగితే అంతటి వేడిని తట్టుకోలేక భవిష్యత్ తరాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, కావున భవిష్యత్ తరాల కోసం ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఇందుకు ఉన్న ఒకే ఒక మార్గం పర్యావరణ పరిరక్షణ మాత్రమేనని, కావున ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంచి పర్యావరణ పరిరక్షణతో పాటు ఓజోన్ పొరను కాపాడుకోవాలని తెలియజేశారు.







**In our college NSS Unit Organized Mega Blood Donation Camp conducted on 17th Sep-2022 in this 27 students are donate Blood.**

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



**గుడుపల్లి జ్యోతి న్యూస్ :**

గుడుపల్లి మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు పురస్కరించు కొని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల ఉపాధ్యాయులు, రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, క్యాన్సర్ చికిత్సలు, ప్రసవ పలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం మరింత ఎక్కువగా దశాబ్ద కాలంగా రక్తదానం గురించి అవగాహన పెరిగినప్పటికీ రక్త రక్త నిల్వలు సరిపడా ఉండటం లేదు. ఆరోగ్యకరమైన ప్రతి వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదాతగా మారడం మా త్రమే దీనికి ఈ విషయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు తమ కళాశాల నుంచి దాదాపు 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ కేశవ్, ప్రభుత్వ స్టాఫ్ నర్సులు, అధ్యాపకులు నాగరాజు వైస్ ప్రిన్సిపాల్ రామ సుబ్బారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణమూర్తి , ఫిజికల్ డైరెక్టర్ శశికుమార్, చిరంజీవి , గుణశేఖర్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

18 Sep 2022
Jyothi Andhra Pradesh And Rayalaseema

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నివేదికగా రక్తదాన శిబిరం




**స్వర్ణ సాగరం, గుడుపల్లి:** గుడుపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు శనివారం నాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ ఆదేశాల మేరకు దేశం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారని, ఇందులో భాగంగా కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కళాశాల విద్యార్థులు పాల్గొని 50 మంది రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

## ● ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 50 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ రక్తదాన శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణమూర్తి, ఫిజికల్ డైరెక్టర్ శశికుమార్, గుణశేఖర్, డాక్టర్ చిరంజీవి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







**Our Principal Dr,J.Lakshminarayana Representation given to MLC Bharath Garu to explain the college problems.**




**In our college Senior Chemistry lecturer Sri. B.Ramsubbareddy attending one day orientation programme on BRAOU in S.V.arts College, Tirupati.**



**Department of History Organized International day of Peace in our college.In this event Principal Dr.J.Lakshminaryana and staff ,students are participated.**

**Paper clipping on International Day of Peace.**

# ప్రపంచ శాంతిని పరిరక్షించాల్సిన బాధ్యత యువతదే

**స్వర్ణ సాగరం, గుడుపల్లి:** గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కోరుకునే దేశాలలో భారతదేశం ముందుంటుందని, అలాంటిది మన దేశంలో సైతం ఆధునిక ప్రపంచంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని, కావున రేపటి భావి భారత పౌరులుగా నేటి విద్యార్థులు, యువత పై శాంతిని నెలకొల్పాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రపంచంలో శాంతిని పెంపొందించడంలో యువత పాత్ర కీలకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం 'అంతర్జాతీయ శాంతి దినోత్సవంను బిఏ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో మారుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక దోరనులు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రపంచంలో శాంతిని పెంపొందించడంలో ప్రస్తుతం ఉన్న యువతే కీలకం అని తెలిపారు. అదే విధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పోరాటం చేసిన దేశాలలో భారతదేశం ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. సామ్రాజ్యవాదం,వలస వాదం, ఆర్థిక దోపిడీల వల్ల ప్రపంచంలో అశాంతి మొదలైనది కాబట్టి మనమందరం ఐక్యమత్యంతో సమస్యలను అధిగమించి శాంతిని స్థాపించడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఏ విభాగాధిపతి పాదిలి నాగరాజు, అధ్యాపకులు నారాయణ మూర్తి, గణేష్, వెంకటాచలం, వినోద్, గుణశేఖర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ



**In our college Telugu Lecturer Dr.P.Nagaraju participated in FRS coordinators meeting in Vijaywada.**



**In the view of NSS day celebrations Essay writing competition conducted in our college,**










**NSS Day celebrations in our college.**

# ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలి



స్వర్ణ సాగరం, గుడుపల్లి: గుడుపల్లి మండల పరిధిలోని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు ప్రతి ఒక్కరూ సమాజం పట్ల సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని, సామాజిక స్పృహ దేశ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, ఇలాంటి ఆసక్తిని ప్రతి ఒక్కరిలోనూ పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందని, కావున విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామసుబ్బారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి వి నారాయణమూర్తి, అధ్యాపకులు డాక్టర్ మాధవి, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ శైలజ, డాక్టర్ నరేష్ కుమార్, డాక్టర్ నాగరాజు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







**In our college Department of Economics to celebrate Anthyodaya Diwas Pandit Dindayal Chotopadhya Birthday celebrations .**

********

.

\